# "రాహు కేతువుల రభస"
## (ఆర్టుడైరెక్టరు & మేకప్ మేన్)

—నటసోదరుడు.

ఎవరయ్యా మీరు? న్యాయంగా బ్రహ్మసృష్టికి ప్రతిసృష్టిలాగా నాటకాల్లో గాని, సినిమాల్లో గాని అకథనులట్టి, ఆయా పాత్రలను సందర్భానుసారంగా ఆవేషములను తయారుచేయవలసిన విధి మీకిది. ఆ శాస్త్రాన్ని గురించి యెన్ని రంగులు, రేఖల, దుమ్ములు, జుట్లు, బొట్లు, కట్టులతో సహా యెన్ని గ్రంథాలున్నాయో, అవి ఒక్కటైనా చూడక, మీరే అంతా హాలీవుడ్ పోయి తలక్రిందుగా చదివి సర్టిఫికెట్లు పుచ్చుకొని పొంది వచ్చినట్లు దాలుగా, సూట్లు, బూట్లతో దర్పంగా బయలుదేరి కేవలం సినిమా ప్రపంచానికి మీర్లే బ్రహ్మాండనాయకులై ఏలా తోక తెలియకుండా తయారై వచ్చి, తీరా, ఈనాటి నటకులు వేషధారణకని ఆ గ్రీనురూములో కుర్చీలకి మేమంతా సంతలో పశువులను కేలభిప్రాయంతో నిరాదరణంగా, అసహనమైన ఆ కొక్కిరాయి చూపులతో ఆ మేకప్ మ్యాన్, ఆర్టుడైరెక్టరు వగైరాలు, ఇదంతా ఆబీడి, సిగరెట్టు కాల్చి మా మొఖాలమీదికి మేఘాల్లాగొదిలేస్తే ఇంద్రజిత్తు యుద్ధంలో మాదిరి ఆపొగలో మేముక్కిరిబిక్కిరియయి ఏం గ్రహచారంరా పరమేశ్వరా అని మేమూ యోగాభ్యాసం మొదలెట్టి ఈ యమకింకరులను వదలి యెప్పుడు బయట పడతామురా అంటూ పదివేల నమస్కారాలు చేస్తూ కూలబడుతాము.

అదేమయ్యా అని అంటే వారికి మాకూ తాత మనుమడే వరుస. ఆదాబ్ హై హాజర్ అంటూ సలాములు చెయ్యాలి. కాస్తో కూస్తో మేంగూడా లోక్కవృద్ధి కలిగినవాళ్లం గదా, గట్టిగా పట్టి వాళ్లను పొగడిస్తే, వాళ్లయోగ్యత లేంటి, ఏం చదివారు- కంపుకాగితాలు పెట్టి గాలించినా వాళ్లలో నూటికి తొంభయిమంది అక్షరజ్ఞానశూన్యులు. మేమంటే చవితితల్లిప్రేమ- దాయాది శత్రుత్వం. అట్టపీట్లపేకలో బొమ్మల మాదిరి మావేషాలన్నీ తయారుచేయడం- సున్నాలన్నీ తెర వేయడం.

ఇలా మా పంచప్రాణాలు పిల్చి పిప్పినిచేసి, మమ్మును సెట్టింగుమీదికి పంపితే, ఏగసం లేక నీరసంపాలై వున్న నటీనటు లేం చేస్తారు డైరక్టరు ఏం చేయుస్తారు. అసలు వీళ్లే మొగళ్లా, బొమ్మలు పుట్టినవా, మా గ్రహచారవశాత్తు ఆడాళ్లు వేషధారణ కొచ్చారా, మాగతి మరీ అధోగతి.

ఇంకా యెన్నో దురాగతాలు జరుగుతుంటాయి- అందరికీ అనుభవమే, పైకి చెప్పరు. ఈ మాత్రం తెలుగువాళ్లలో ఆర్టుడైరెక్టర్లు మేకప్ మ్యానులు లేరా? ఏడీ అడవి బాపిరాజుగారు, టి. వి. యస్. శర్మగారు, యస్. వి. యస్. రామారావుగారు, యస్. యస్. రాఘవన్ గారు, పి. బ్రహ్మంగారు మున్నగు ప్రముఖులు తెలుగు దేశంలో ఉన్నారే, ఛాలెంజిగా వదులుదాం వారి మనవాళ్లేమైనా వారికంటే దేనిలోనైనా ఒకపిసరం తీసిపోతారేమో?- మనవారిని మనం ప్రోత్సహించడం లేదు- ఉత్సాహం అంతకంటే లేదు- ఓర్పు లేదు- ఇందరుండగా, మా యెదుట కొరకరానికి ఈ ఉత్తర హిందూస్థాన గుజరాతీ వాళ్లూ, మిలిటరీ వాళ్లూ చూస్తే మాకు దుర్బలురూ గాని, మాకు లోకాలకు ప్రభువుల మని ముందుపడతారు.

నేను ముఖ్యంగా కోరేదేమంటే ఈ ఉత్తర హిందూస్థాన పిశాచగణాన్ని సాధ్యమైనంత త్వరలో తగుకీతి క్రమశిక్షణ కట్టుబాటులతో ఈ ప్రొడ్యూసర్లు, ఈ డైరెక్టర్లు, ఈ స్టూడియో ప్రొప్రయిటర్లు మిగిలిన అధికార వర్గంవారు పట్టి, నక్కదిద్ది సరిచేయాలి. అలా కాకపోతే మీకు మాకు వారికి వ్యవహారం ముదిరి పీరాంజ చేయం చేసి తోకగుణాడించాలి. అప్పుడు అసలుదానికి మోసం, తీరా పలకమీదికొచ్చి నానా గోత్రభ్యాం అవుతుంది.

అరే! ఏమాత్రం లక్ష్యముండదు నటీనటులంటే ఈ కరటకదమనకులకు. ఇదంతా నా స్వప్రాణరక్షణార్థం కాదు వ్రాస్తుంది. అనుభవిస్తు కూడ చవట దద్దమ్మలాగు ఎవరికి వారే అని ఒక్కరు మాట్లాడరేమయ్యా. యోచించండి. అల్లరి నాది, అనుభవం మీది. దీప ముండగానే యిల్లు చక్కబెట్టుకోండి. నక్కపోయిన తరువాత బొక్క కొట్టితే ప్రతిఫలం శూన్యం. మీయిష్టం. మరి జాగ్రత్త!

---

# గుంటూరు జిల్లా డెల్టా రైతుల యిబ్బందులు-

## గోగినేని లక్ష్మీనారాయణగారు అధికార్లతో సంప్రతించుట

---

రైతుల యిబ్బందుల్ని గూర్చి లక్ష్మీనారాయణగారు పొన్నూరు మకాంలో డి.పి. డబ్లు. అధికార్లతో సంప్రతించారు.

### అధికార్ల సమాధానం.

కృష్ణా హైలెవల్ ఛానల్ ఆయకట్టులో పరిమితంకంటె ఎక్కువ సాగుచేస్తున్నారనియు మురిగిపోతున్న మెట్టలను మాగాణికి మార్చుటకు డిపార్టుమెంటుకు వొదలిపెట్టబడిన మార్జను కంటే మూడింతలు మార్చారనియు, అట్టిభూముల మీద పెనాల్టీ విధింప బడుననియు మాగాణి భూములవద్ద మురిగిపోవు మెట్టనుగూడా మార్చుటకు కనీసం రెండేండ్లువరకు ఏమీ చేయలేమనియు, చెప్పిరి.

వెదవట్లపూడి, చినకాకాని కొండ్రగామములకు హైలెవల్ ఛానల్ కొత్తతూములు నిర్మించేటందుకు వీలుంటే వచ్చే సంవత్సరం పూర్తిచేస్తామనియు, చెప్పిరి. చిన్నతూముల విషయంలో ఒకట్రెండేండ్లు పెంచారికి తూములు యిచ్చిన తర్వాత చిన్నవి పెద్దవి చేయబడుననియు, తొందరపడి గట్లుగొట్టుకుంటే చిన్నతూములే ఖాయపరచబడుననియు చెప్పిరి. కొందరికి తూములు ఆగష్టు 1 వ తేదీనుండి యివ్వబడుననిరి.

### యిర్రిగేషన్ బోర్డు రైతుప్రతినిధి.

జిల్లారైతు సంఘము సమానించి చాన్నిసార్లు చెప్పకుండా యిర్రిగేషన్ అడ్వైజరీ బోర్డులో రైతుసంఘ ప్రతినిధిస్థానాన్ని ఖాళీగా పెట్టారని తెలుస్తూంది.

—ఒకవిలేకరి.

---






## పుస్తకాలు స్టేషనరీ

మేము నూతనముగ నెల్లూరు చిన్నబజారులో కృష్ణా & కో., అను పేరుతో పుస్తకముల షాపును స్థాపించియున్నాము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, తమిళ పుస్తకములు, స్కూలు పుస్తకములు, స్టేషనరీ సామానులు యెవరికి యే పుస్తకములు కావలసినను, సరసమైన వెలలకు దొరుకును. గాన తామెల్లరు మా వ్యాపారమునకు తగు ప్రోత్సాహమియ్యగలందులకు ప్రార్థించుచున్నాము.

బజారు, నెల్లూరు — జి. సుబ్బారావు, ప్రొప్రయిటర్.




ట్రేడ్ మార్కు



రిజిస్టరు 2480

## కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారణీ డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, అర్ధవాతం, చచ్చు, తిమ్మిర్లు మొదల్గు కోట్లకొలది [illegible] ప్రాణదానమొసగి [illegible] ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌వైద్యుడు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్ల వారివీధి, కాళమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.

## నమ్ము — నమ్మకపో.

———

### హిట్లరును బిడ్డవలె చూస్తాడు.

చూడటానికి హిట్లర్ ఒక బ్రహ్మరాక్షసుడి లాగా కనబడినా, "హానోసెబెండ్" అనే వానికి ఒక చిన్నబిడ్డలాగా కనబడతాడు. ఈ హానోసెబెండ్ హిట్లరుకు వాతావరణ స్థితిని తెల్పేవాడు.

ఏసమయంలో ఎట్లాంటి వాతావరణమున్నదీ, ఏతట్టుదండయాత్ర సాగించవలసినదీ, ఇంక ఎంత కాలంలో దండయాత్ర చేయవలసినదీ- మొదలగు విషయాలు హిట్లరుకు తెలియచేస్తుంటాడు. ఇతడు హిట్లరుకు రహస్యసాధనమేనని చెప్పవచ్చు.

భవిష్యత్కథనము చెప్పడమునకు "హానోసెబెండ్"లో ఒక గూఢమైన శక్తి కలదని నాజీ ఆఫీసర్లు తలుస్తారు. వివిధదేశాలయొక్క వాతావరణ స్థితిగతిని తెల్పడానికిగా ఇతడు అప్పటప్పటు గూఢచారులను నియమించాడు. బరామీటరుయొక్క ఒత్తిడి శక్తి, సూర్యుడు ప్రకాశించు కాలము, గాలిలోవున్న చెమ్మ మొదలగు వివరాలు కనుక్కొని "హానోసెబెండ్"కు తెలియబరుస్తుంటారువారు. ఈవివరాలనుబట్టి హిట్లరుకు ఏ ఏ సమయాలు దండయాత్ర కనుకూలములో తెలియబరుస్తుంటాడు. "హానోసెబెండ్"

★

### హిట్లరుకు త్వరలో చావు.

అని మనం చెప్పడంకాదు. తానే చెప్పకొంటాడు.

అమెరికన్ జర్నలిస్టు 'కారల్ వాన్ వేగాండు' హిట్లరుకు చాల రహస్యమిత్రుడు. అతనితో హిట్లరు ఈక్రిందివిధంగా చెప్పేవాడట.

"నేను ఈప్రపంచాన్ని విడిచిపొయ్యే కాలం చాల దూరంలోలేదు. నేను బ్రతికేకాలం చాల తక్కువఅయినా నెరవేర్చవలసిన పనులు చాల వున్నాయి."

నేను ఇదివరకే ఒకసారి చావును సమీపించాను.

ఆహా! అదిఎట్లు? అని వేగాండుగారు ప్రశ్నిస్తే ఈక్రింది సమాధానం హిట్లరు చెప్పాడు.

"1918 లో మిక్కిలి ప్రమాదావస్థలో నన్ను 'పేసవాక్' ఆస్పత్రికి తీసికవెళ్ళారు. చావడానికి సంసిద్ధంగా వుండే నాకు తటాలున ఒక వెలుగు కనబడి ఈక్రింది విధంగా చెప్పింది.

'జర్మన్ రాజ్యాన్ని పునస్థాపనచేసి, జర్మను ప్రజలనువిముక్తుల చేయునంతవరకూ నీవుచావవు.'

ఈమాటలు ఒకమాంత్రిక శక్తితో చెప్పబడి నట్లునాకు తోచింది.

నేను చావునుండి తప్పించుకొని బయటపడ్డాను. అప్పటినుండి మూడుఉద్దేశాలు కొనసాగించట కోసరంనేను పాటుపడుతున్నాను. (1) జర్మనీదేశం స్వాతంత్ర్యం ఇప్పించడం (2) జర్మన్ రాజ్యాన్ని ఏకంగావించి వదిలపరచడం (3) బోల్షివిజంను నాశనం గావించడం"

★

### చేతిబొటన వ్రేలుకు బదులు కాలిబొటనవ్రేలు.

ఆర్మీనియా దేశంలో ఒకనికి ప్రమాదంవల్ల కుడిచేయి బొటనవేలు తెగిపోయింది. డాక్టరు దగ్గరకు వెళ్ళగాఅతడు కాలియొక్క బొటనవేలును కోసి చేతికిపెట్టాడు. ఇప్పుడు అతనికి కాలిబొటన వ్రేలు లేకపోయినా చేతిలో ఇమిడి వుండడంచే ఎప్పటిమాదిరిగా అతడు పనిచేయ గల్గుతున్నాడు.

★

### పెండ్లాన్ని చావమోదాడు.

"మాధురీక్కాయం" ఒక్కో సమయంలో మిక్కిలి ప్రాణాపాయకరమైన చెరుపు చేస్తుం దని చెప్తూ లక్నో మేజస్ట్రేట్ అగు "శేక్ అలీ" "రామదీన్" అనేవాడికేసును సెషన్సు విచారణకు పంపాడు.

"రామదీన్" అనేవాడి పెళ్లాము "గోమా"కు పెద్దఅమ్మవారు పోసింది. అదిఒక దయ్యమనియూ "గోమా"ను బాగాతన్నిన ఎడల అమ్మవారు తీసి పోవుననియూ, ఇరుగు పొరుగువారు సలహానిచ్చారు. అందుపై "రామదీన్" లాఠీకర్రతో ఆమెను దేహశుద్ధిచేశాడు. తీవ్రముగా గాయపడుటచే ఆతర్వాత 3 గంటలకే ఆమె మరణించింది, శవము రహస్యంగా పూడ్చబడింది.

మర్నాడు పోలీసులకు ఈవిషయం తెలిసింది. శవమును "పోస్టుమార్టెం" పరీక్షకు పంపారు. రామదీన్ మీద కేసుపెట్టారు.

———

### కర్నూలుజిల్లా కిసాన్ సాధారణ సభ్యత్వ సమావేశము.

———

కర్నూలుజిల్లా కిసాన్‌సభ సాధారణ సెక్రటరీ కామ్రేడ్ సి. బాలిరెడ్డిగారు ఈనెల 25 వ తేదీ కర్నూల్‌లో జిల్లాకాంగ్రెస్ ఆఫీసులో 11 గంటలకు సాధారణ సభ్యత్వ సమావేశం జరుగునని ప్రకటించుచున్నారు.

#### కార్యక్రమము.

1. క్రొత్త సంవత్సరమునకు ఆఫీసు హోదాదార్లను ఎన్నుకొనుట.
2. జిల్లా మండసా రిక్షణ కమిటీని ఏర్పాటు చేయుట.
3. జిల్లాలో ప్రాథమిక సభ్యత్వపు ప్రచారం
4. తాలూకా కమిటీలను, నిర్మాణముచేసి సభలు జరిపించడం.
5. తుంగభద్రా ప్రాజక్టు విషయమై చర్చ.
6. కార్యదర్శి తెమ్మె ఇతర తీర్మానములు.

———

అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయం జూలై 24 వ తేదీ నుండి పూనాలో నుండును. అచట 25 వ తేదీ నుండి అ. భా. కాం. సంఘసభయూ కార్యవర్గ సభయూ జరుగును.

———

12 రోజులనుంచి సమ్మె సాగిస్తూవున్న ఎంప్రెస్ మిల్లుకార్మికులు యూనియన్ తీర్మానాన్ని అనుసరించి 15 తేది సమ్మెమాని పనిచేసారు. మాడల్ మిల్లు కార్మికులు మాత్రం ఇంకా సాగిస్తూనే వున్నారట.


"శాంతాచికిత్సాశ్రమము"

డాక్టర్ సి. ఎ. కె. చార్య.

పల్సు స్పెషలిస్టు (నాడీ నిపుణులు).

హెడ్డాఫీసు :: ఒంగోలు
బ్రాంచి :: నెల్లూరు



నెల్లూరులో శుక్ర, శనివారములు మాత్రమే రోగులను పరీక్షించి ఔషధములనిత్తురు.

పరీక్షాసమయములు!

ఉదయం 7 గంటలు మొదలు 9-30 వరకు
సాయంత్రం 3 ,, ,, 5 వరకు

తక్కిన్నరోజులలో ఒంగవోలులో నుందురు.

సర్వవిధ రోగములకు, రోగులు కోరెడి ఆహారములతో

శ్రీమాన్ చిలకపాటి ఆచార్యులగారి

"శాంతాచికిత్స"

ఈనవీనచికిత్స, దేశకాలస్థితులను, బలా, బలములను గమనించి చేయుదురు.





సుప్రసిద్ధములగు మా 250 రకముల మందులును, మా పేటెంటు ఔషధములును, మా గ్రంథములును, "సుధ" యనెడి మా మాసపత్రికయు ప్రతిగ్రామమునందలియు, మా స్టాకిస్టువద్ద కూడ దొరకును—

డాక్టరు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

బెజవాడ (లేక) రాజమండ్రి.



ఇండియా, బర్మాలో 56000 కుటుంబములు

"జనరల్ అస్యూరెన్సు" వలన రక్షణ పొందుచున్నవి.

1907 లో స్థాపితము — అజ్మీరులో హెడ్డాఫీసు.

ఈనాటికి రు. 3,70,00,000 పైబడిన భీమాపట్టాలు అములులోయున్నవి.

రు. 62,00,000 పైగా ప్రజలకు 'క్లెయిము' చెల్లింపబడినవి.

వ్యయము ఎంతోతక్కువ! పట్టాదారులు పొందే బోనసు రేటు చాల ఎక్కువ!

జనరల్ అస్యూరెన్సుకంపెని మిగుల ప్రఖ్యాతికి వచ్చినది.

నెల్లూరు. చిత్తూరుజిల్లాలలో పనిచేయు ప్రతినిధులు వివరములకు వ్రాయుండి.

బ్రహ్మదత్త ఎస్క్వైర్, B. Sc., LL. B., F. S. S. (London) జనరల్ మేనేజరు, అజ్మీరు. లేక బి. జె. ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, నెల్లూరు.



పరమ రహస్యం



నయనానందకర సౌందర్యానికీ,

చక్కని సంతానానికీ ఆరోగ్యమే కారణం

స్త్రీకి ఎటువంటి ఋతుదోషాలూ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుతూ సంతాన సఫలత నొందింపగల మహామాన్వితరసాయనము లోధ్ర. స్త్రీలకు ఆరోగ్యము ముఖ్యము. అందుచేతనే లోధ్రసేవనము ముఖ్యము

అన్ని మందులషాపులలోను దొరకును

కేసరీకుటీరం : రాయపేట : మదరాసు

# ఢిల్లీ తీర్మానం

## దాని అంతరార్థం.

కాంగ్రెసు వర్కింగుకమిటీ మొన్న ఢిల్లీలో ఆమోదించిన తీర్మానం ఘాటుగా వున్నట్టు కన్పించినా, ఇదివరకు కాంగ్రెసు చేసిన తీర్మానానికంటె తగ్గుస్థాయిలో వున్నదని చెప్పాలె.

ఇంతకుమునుపు ప్రజాప్రతినిధి పరిషత్తు సమావేశాన్ని కాంగ్రెసు కోరింది. ఇప్పుడు జాతీయ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

అంటే సర్వాధికారాన్ని ప్రజల హస్తగతం చేసేందుకు బ్రిటిషు ప్రభుత్వం వెంటనే సిద్ధపడవలసిందని మొదటి తీర్మానం యొక్క అర్థం. ఇప్పటి తీర్మాన ప్రకారం భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని తప్పక యుద్ధానంతరం యిస్తాము అని ప్రకటించితే చాలు. యిప్పుడం యుద్ధానంతరమే జరుగవచ్చు. ఈలోగా ఢిల్లీ కేంద్రంలో జాతీయప్రభుత్వాన్ని స్థాపించవలసినదని కోరిక.

జాతీయ ప్రభుత్వమంటే ఎట్లావుంటుంది? ఈ ప్రశ్నకుకూడ తీర్మానంలో సమాధానం వున్నది. ఇప్పుడు కేంద్ర శాసనసభలో వుండే పార్టీ సభ్యుల సంఖ్యాబలానికి అనుగుణ్యంగా జాతీయ ప్రభుత్వం యొక్క మంత్రుల సంఖ్య, బలం వుంటుందన్నారు.

ప్రస్తుతం కేంద్రశాసనసభలో మెజారిటీ కాంగ్రెసుపార్టీవారు. ఈపార్టీ వారికి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అధికారం వుండవలె. అంటే వైస్రాయిగారు కాంగ్రెసుపార్టీ నాయకుని పిలిచి ప్రభుత్వాన్ని నిర్మాణం చేయవలసిందని చెప్పాలె. అందుమీదట శాసనసభలోని అన్నిపార్టీల నాయకులను సమావేశపరచి, వారివారి సంఖ్యాబలాన్ని బట్టి ఆయాపార్టీలకు విశ్వాసపాత్రులైన నాయకులను మంత్రివర్గంలోకి కాంగ్రెసుపార్టీ నాయకుడు తీసుకుంటాడు. మిగతా మంత్రులు కాంగ్రెసువారుగా వుంటారు. అనగా ప్రధానమంత్రి కాంగ్రెసుపార్టీ నాయకుడు, మంత్రులు ఎక్కువమంది కాంగ్రెసుపార్టీ సభ్యులు, మిగతామంత్రులు తదితరపార్టీలు లిబరలు, హిందూసభ, ముస్లింలీగులకు చెందినవారు.

ఇది కోయలిషను మంత్రివర్గంకాదు. కోయలిషనులో సాధారణంగా రెండుపార్టీలే వుంటవి. ఈరెండుపార్టీలవారికి సమానమైన ఆధిపత్యం వుంటుంది. అటువంటి మంత్రివర్గంకాదు కాంగ్రెసు కోరింది. దీనికి 'కాంపొజిటు' మంత్రివర్గం అని మౌలానా ఆజాదుగారు నామధేయమిచ్చినారు. కాంపొజిటు అంటే కలసియున్నటువంటి అని అర్థం. శాసనసభలోని అన్నిపార్టీలకు మంత్రివర్గములో ప్రాతినిధ్యం వుంటుందిగనుక, కాంపొజిటు మంత్రివర్గం అన్నారు. ఆధిపత్యం కాంగ్రెసుపార్టీకే వుంటుంది.

---

### విద్యార్థుల సమ్మెలు

ప్రభుత్వపాఠశాలల బాలురుగాని, ప్రభుత్వ సహాయము బడసిన బాలురుగాని సమ్మెలు మున్నగు ప్రదర్శనములు చేయుచో వెడలగొట్టబడవచ్చుననియూ, ప్రభుత్వ విద్యార్థి వేతనములు పొందుచున్నచో ఆపబడుననియూ పాఠశాలాధికారులకు బెంగాల్ ప్రభుత్వంవారు ఉత్తర్వు జారీచేసియున్నారు.

---

## కంచెలు — యిజారాలు.

దక్షిణిండియా పల్లెలకంచె విషయంలో వెంకటగిరి రాజాగారు, రైతులలో పార్టీలుపెంచి పోటీలు పెంచుతున్నారు. ఈమధ్య పోట్లపాటివారు యిజారాను తీసుకుంటే, అదివరకున్నదో పాగను బలపరచి పాడుచేదని తీర్మానించేశారు రాజాగారు. ఆపాగుకు పుల్లరి ముజరా యివ్వమంటే యివ్వక జమీందారు అక్రమానికి దిగి యిజారాదార్ల బలవంతముచేశాడు పైకమంతా కట్టమని. ఈలోగా కాంగ్రెసు జిల్లాబోర్డు ఎలక్షనుగా యిజారాదార్లు కాంగ్రెసును బలపరచగా అప్పటి వెలమ పే పా రు కోపగించుకొని చెప్పుడుమాటలువిని, దావాకు పంపించాడు. ఆ విషయంలో యిజారాదార్లు వ్యాజ్యంగా గమనించవలసిన ముజరా పైకము త్రోసివేయుమని, జమీందారుని అక్రమాలు బయటపెట్టుటకుగాను, ఆజ్ఞను పిటీషను పెట్టినారు.

ఈ విషయంలో రైతుసోదరులంతా గమనించవలసిన దేమంటే, జమీందార్ల కుతంత్రాలకు, దౌర్జన్యాలకు లోబడక తమహక్కుల నిల్పుకొనుటకొరకు, అఖండమైన దీక్షతో పనిచేయాలి. ప్రతి కంచెను ఎవ్వరూ పోటీచేయక యిదివరలో అక్రమంగా పెంచిన పాటలన్నిటిని తగ్గించుకోవాలి. ఈమాత్రమైన కట్టుబాటు రైతుల్లో లేకపోయిన యీదుష్ట జమీందార్లు, అధికార్లు మనపై సవారి యింకా సాగిస్తారు. మన ఐకమత్యమే వారి దౌష్ట్యసాధనాన్ని కూల్చే బాంబు. గనుక రైతుసోదరులంతా యీ పల్లెలకేసులలో పోట్లపాటి రైతుల కార్యదీక్షకు, ధైర్యానికి, తోడ్పడి, జమీందారీ నిరంకుశ బాధలు పోగొట్టుకొనుటకు స్వాతంత్ర్య కేంద్రాలైనటువంటి మనమంతా చేరాలి. మన మేలుకొరకు, మన బాగుకొరకు పాటుపడని వుద్యోగుల సహకారము మనము విసర్జించి, మనకున్న కష్టాలు మన సంఘాలద్వారా ప్రభుత్వానికి తెల్పుకొని సాధించుకోవాలి. ఈకంచెల్లో మనకి న్యాయంగా వుండవలసిన్న హక్కులనిపుడు సంపాదించుకోవాలంటే, ప్రతి గ్రామంలో రైతుసంఘాలేర్పరచుకొని తీవ్ర ఆందోళనను బయలుదేరించాలి.

ఎన్నియేళ్లో రోజులనుండి ఎంతో ఐకమత్యముతో మెలగుతూ శత్రుదుర్భేద్యమైన కోటమాదిరిగావున్న ఆవుల మంద పోటపాలెమును జమీందారు యీకంచెల విషయంలో తగాదాలేర్పరచి చిందరవందరచేసి భ్రష్టుపట్టించాడంటే, మన రైతుల్లో కలయిక, ధర్మము, ధైర్యం లేదన్నమాట. వట్టి పిరికిపందలమై వారి మోసపుమాటలకు లొంగి తగాదా లేర్పరచుకున్నామంటే యితర దేశాలు, జాతులు జూచి నవ్వరా?

గనుక రైతులోకమంతా యీఅక్రమ కంచె యిజారా విషయాల్లో పోటీలు పెట్టుకోక, పూర్వమునుంచి వున్న మన ఆచారహక్కుల సంపాదించుకొనుటకు ప్రతిచోట రైతుసంఘాలేర్పరచుకొని కృషిచేయ ప్రార్థించుచున్నాను.


రావిపాటి మహానందిచౌదరి,
నె॥ జి॥ రై॥ సంఘ సహాయకార్యదర్శి.

---

### అల్లాబక్షుగారు

జాతీయ ముస్లిం సమావేశాధ్యక్షులును, సింధు మాజీ ప్రధానియును అయిన అల్లాబక్షుగారు కాంగ్రెసులో చేరుటకు తమ సంసిద్ధతను వెల్లడించిరి. షికార్పూరు కాంగ్రెస్ వాలంటీరుల బోర్డు సభ్యులుగాకూడ పని చేయుదురు.

---


సకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము




అమృతాంజనము

తామర మందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును






డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును బలమును
ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం

★
ట్రంకురోడ్డు—
నెల్లూరు.
★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీపేటు, రాజాపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం

రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

# విశాఖజిల్లా విషయాలు-

మందసా కాలువ్యుల కేసు — రైతుసంఘ సమావేశం — శ్యాంబాబు దినోత్సవము-

## జిల్లా రైతు సంఘం

విశాఖజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశమున్నూ, స్థాయిసంఘ సమావేశమున్నూ, బొబ్బిలి తాలూకా లావల్లి గ్రామంలో ఆగష్టు 4 తేదిన జరుగునని సభ్యులు, రైతు సేవకులు రావలసిందని కార్యదర్శి పుండరీకాక్షాచారిగారు వ్రాయుచున్నారు.

★

### రాజయ్యపేట అగ్రహారం

పాలకొండ తాలూకా రాజయ్యపేట అగ్రహారం యినాము రైతు శ్రీనారాయణుడు తమ సాగులోవున్న భూమి విడదల యివ్వనందుకు ఆగని పై అగ్రహారందారు పంచమిన ప్రణాళికలో ప్రయోగిస్తున్నారట.

—ఒక రైతు.

★

### బారువగ్రామంలో

16 వ తేది శ్యాంబాబు స్మారక దినోత్సవము విజయవంతంగా జరిగింది. వారి పటాన్ని మేళ తాళాలతో వూరేగించిరి. పిమ్మట శెట్టి లక్ష్మణస్వామిగారి అధ్యక్షత క్రింద సభజరిగి సానుభూతి తీర్మానం అంగీకరింపబడెను. శిలా విగ్రహ స్థాపనకు యధాశక్తి తోడ్పడుటకు కూడా తీర్మానించిరి.

—ఒక విలేఖరి.

★

## మందసా రైతులసభ

### శ్యాంబాబు దినోత్సవం

16 వ తేది హరిపురంలో శ్యాంబాబు దినోత్సవం మహావైభవంగా జరిగింది. సూర్యనారాయణరెడ్డిగారి అధ్యక్షత క్రింద మహాసభ సమావేశమైంది. దానిలో శ్యాంబాబుగారి అకాల మరణానికిచింతిస్తూ వారి కాంగ్రెసుసేవను గూర్చియు జమీన్ రైతుల విషయాలలో వారుబడ్డ శ్రమనుగూర్చియు హాలీ రైతు రాజ్యస్థాపన వారధ్యాను చేసిన కృషినిగూర్చియు మల్లిపెద్ది కృష్ణమూర్తి, అబ్దుల్ రహిమాన్ ఖాను, పద్మనాభం, రెడ్డి, మున్నగు ప్రముఖులు మాట్లాడిరి. వారి శిలా విగ్రహాన్ని యిచ్ఛాపురంలో స్థాపించడానికి కూడా హెచ్చరించిరి. వారి కుటుంబానికి సానుభూతితీర్మానం అంగీకరింపబడెను.

### తన్నీరు హనుమంతరావు సానుభూతి.

సభలో రైతు సేవకుడును జమీన్ రైతు, గోభూమి పత్రికా ఆఫీసులలో సేవచేసిన తన్నీరు హనుమంతరావుగారి అకాలమరణానికి కూడా చింతిస్తూ వారికుటుంబానికి సానుభూతిని తెలుపుతూ తీర్మానించిరి.

★

## మందసా కాల్పుల కేసు

విజయనగరం డిస్ట్రిక్టు కలెక్టరుగారు సదరు కేసు సెషన్సుకు పంపగా ముద్దాయిలందర్నీ జామీను మీద వదలవలసిందని సెషన్సుకోర్టులో పిటీషను దాఖలుచేయగా 302 వ సెక్షను ప్రకారం నేరం మోపబడిన ముగ్గుర్నితప్ప తక్కిన ముప్ఫై తొమ్మిది మందినిన్నీ జామీనుమీద విడుదల చేయమని ఉత్తర్వుచేసిరి.

విశాఖపట్నం సెంట్రల్ జైలునుండి తే 15 దీ విడుదల చేయబడిన 33 మంది రైతువీరులను మందసా రక్షణ కమిటీ అధ్యక్షుడు కరుణాకరం సుబ్బారావుగారు ఉత్తరవిశాఖ రైతుసంఘ అధ్యక్షుడు దుక్కా సూర్యనారాయణరెడ్డిగారు కలుసుకొని భోజనాది సదుపాయములమర్చి రైల్లో బయల్దేరిరి.

యీ రైతువీరులు తే 16 ది వుదయం మందసా రైలుస్టేషను చేరేసరకు మాదిస్వ పద్మనాభం గఫూర్ ఖాన్ గార్ల నాయకత్వాన వందల కొలది రైతులు వీరికి స్వాగతమిచ్చి తోడ్కొనిపోయి, ఆసాయంత్రం హరిపురంలో జరిగిన మందసా ఎస్టేటు రైతుమహాసభలో యీ ఖైదీలు వీరు లందర్నీ సన్మానసత్కారములతో గౌరవించిరి. జైలులోని మున్నగువని పక్రమంగా లేదనియు జైలువిషయం ప్రభుత్వం శ్రద్ధ వహించడంలేదనియూ వారి అనుభవములను చెప్పిరి.

### రాష్ట్రకాంగ్రెసునాయకుల పరామర్శ.

కాంగ్రెస్ విచారణ కమిటీ సభ్యులను బాపినీడుగారు తే 14 ది విజయనగరం విచ్చేసి మందసా కేసు వ్యవహారాలుగూర్చి కరుణాకరం, దుక్కా రెడ్డి గార్లతో సంప్రతించి సలహాలిచ్చి వెళ్ళిరి. రేకతా[illegible] ప్రకాశంపంతులు 22 తేది విజయనగరం [illegible]రు.

—ఒక విలేకరి.

## బర్మాలో బహ్మాండమైన కూలీసభలు.

### మందసానిదికే ఏర్పాట్లు.

మందసా రైతురక్షణ సంఘ కార్యదర్శి వల్లభరావుగారు మాసీమంది ఇట్లు వ్రాయుచున్నారు "పొట్ట చేతబట్టుకొని పుట్టిన ప్రదేశాలు విడిచి యెక్కడెక్కడనుంచో చేరిన రైతుకూలీలంతా బర్మాలో మందసాకాల్పుల్ని నిరశిస్తూ రంగూను తదితర నగరాలలోను బ్రహ్మాండమైన సభలుజరిపి సానుభూతి తీర్మానాలు చేశాను. ఆచార్య రంగాగార్ని విడుదల చెయ్యాలని తీర్మానించాను. సభల్లో పుక్కు శ్రీ జగన్నాధయులుగారు, కోరాడ సూర్యనారాయణగారు, దారశోభీలు, వల్లి వెంకయ్య, కొంక రామయ్య, యెక్కల బలరామస్వామి, తెప్పల సింహాద్రి, పాత్రా అవంతయ్య, బర్నల రామన్నగార్లు ఉపన్యసించారు.

ఈక్రిందివారితో బర్మాలో మందసా రక్షణ కమిటీ ఏర్పడ్డది.

(1) సూర్యనారాయణ (2) యం. వెంకాసి (3) బోగులు (4) టి. సింహాద్రి (5) పి.గంగయ్య (6) యస్. హనుమంతు (7) యన్. రుద్రయ్య (8) పి. సోమయ్య (9) బు. వసంతు, (10) కె. సూర్యనారాయణ (11) బి. రామన్న (12) బి. అప్పన్న గార్లు.

రైతుబాంధవుడైన ఆచార్య రంగాగారిని వెంటనే విడుదల చెయ్యాలనియూ, మందసా రైతుల పైనను, రామలింగయ్య పైనను వున్న కేసును ఉపసంహరించుకోవలెననియూ, లచ్చన్నగారిపై నిర్బంధాన్ని తొలగించవలెననియూ మందసా రైతులకోసనపుకోర్కులు నెరవేర్చవలెననియు మద్రాసు ప్రభుత్వమును కోరుతూ తీర్మానము గావింపబడినది.


ఈ యేటి స్మరణీయ సృష్టి- శ్రీ జానకీ పిక్చర్సువారి

# చూడామణి

(ఉద్రేకభరిత తెలుగు సాంఘిక చిత్రము)

| డైరెక్టర్: | స్టూడియో: | కథ: | సంగీతం: |
|---|---|---|---|
| రాజాశాండో | ప్రాగ్జ్యోతి | బలిజేపల్లి - సదాశివబ్రహ్మం | ఎస్. వి. వెంకట్రామన్ |

ఉజ్వల తారాగణం:

సి. యస్. ఆర్. - కళ్యాణి - పులిపాటి - జోకర్ రాముడు - సుందరమ్మ తదితరులు—

బుకింగు, వివరాలకు: శ్రీ జానకీ పిక్చర్సు, 19 కెథ్రల్[illegible]

# అంతర్జాతీయ రంగం-

మొదటి పేజీ తరువాయి.

బాంబులవర్షం కురిపిస్తూన్నారు. అయినాగాని గొప్పప్రమాదమేమీ లేకుండా, ఇంతవరకు దీవి యొక్క సంరక్షణ జరుగుతున్నది.

18 వ తారీకు నుండి జిబ్రాల్టరు పైన కూడ ఇటాలియను విమానాలదాడి సల్పుతున్నవి. చెప్పుకోతగినంత నష్టమేమీ కల్గలేదు.

## అమెరికాలో:

ఒకసంవత్సరం లోపల అమెరికా బ్రిటిషు సామ్రాజ్యంతో కలిసి యుద్ధం చేస్తుందని అందుకుగాను ప్రస్తుతం సన్నాహమంతా జరుగుతున్నదని, అమెరికాలో గొప్ప పలుకుబడిగల వార్తాపత్రికల యజమాని హోర్స్టుగారు వ్రాస్తున్నారు.

ఒక్క సంవత్సరమా! ; ఈలోపల ప్రళ్యకాలం కాస్తా అయిపోకుండా వుంటే!

### రూజువెల్టు నామినేషన్:

ఇప్పట్లో మటుకు యుద్ధంలో నేరుగా అమెరికా జోక్యం కలిగించుకోదు. అని స్పష్టపరచి, మళ్ళీ అధ్యక్షుడు గావడానికి రూజువెల్టు ప్రయత్నిస్తున్నాడు.

డెమోక్రటికు పార్టీలో నామినేషనుకొరకు ముగ్గురు అభ్యర్థులు మొదట నిలబడ్డారు. రూజువెల్టుకు అత్యధికమైన సపోర్టు వుండటంవల్ల, వారు విరమించుకొని, ఆఖరకు జరిగిన వోటింగును లెక్కచేయక, ఏకగ్రీవంగా రూజువెల్టే యెన్నుకోబడినట్లు ప్రకటించబడినది.

రిపబ్లికను పార్టీవారు వరుసగా మూడవసారి మళ్ళీ ఒక వ్యక్తి అధ్యక్షుడు గావడం బాగులేదని, రూజువెల్టుగారి "న్యూడీలు" కార్యక్రమము జయప్రదంగా లేదని ప్రచారంచేసి, వెండలు విల్కీగారిని గెల్పించవలెనని సంకల్పించినారట.

యుద్ధంలో అమెరికా దిగదు. కాని యుద్ధంలో నిమగ్నులై వుండే ఇంగ్లండుకు సంరక్షణ నిమిత్తమై యావత్తు సహాయం చేయడం అమెరికా ధర్మమని డెమోక్రటికు పార్టీవారు ప్రచారంచేసి, రూజువెల్టును గెల్పిస్తారు.

### నావికా సన్నాహం:

అట్లాంటికు, పసిఫికు రెండు సముద్రాలలో 1000 మైళ్ళ అవతల హద్దువరకు నావికా సంరక్షణ జరిగే నిమిత్తం రూజువెల్టు ప్రభుత్వం 20 కోట్ల డాలర్లపైకం శాంక్షను చేసింది.

### అఖిల అమెరికా సమావేశం

అమెరికా ఖండంలోని అన్ని దేశాల ప్రభుత్వాలు కలసి అమెరికా స్థితిగతుల్ని సమాలోచించుకుంటున్నవి,

చిన్నచిన్న దేశాలు తమ సరకులను విడుదల చేసుకునేదానికి సహవుగా వుండేందుకుగాను, రూజువెల్టు ప్రభుత్వం, బ్యాంకులకు క్రొత్తగా కొన్ని కోట్లడాలర్లు పైకం శాంక్షను చేసినాడు.

అమెరికా ఖండంలోవుండే ఫ్రెంచి, ఇంగ్లీషు ... వారికి చెందకుండా వుండేటట్లు అం... ... అమెరికాలోని 21 ... జనా స్వేచ్ఛ... ...యుంచేదానికి ... ...ంచెం ...యు ...

భాగం ఇటలీ, జర్మనీ, ఇంగ్లండు దేశాలతో వుంటున్నది. యిప్పుడా వ్యాపారమంతా నిల్చిపోకుండా, సరకులు విడుదలయ్యేమార్గం, రూజువెల్టు బ్యాంకులకు శాంక్షను చేసిన పైకంద్వారా, కొంత ఏర్పడింది గనుక ఆటే చిక్కులుండవని అనుకుంటున్నారు. ఒకవాడు రహస్య సమావేశం కూడజరిగింది. శాంతిరక్షణ కమిటీకి కార్డెలు హాలుగారిని, ఆర్థిక వ్యవహార కమిటీకి మెక్సికో ఆర్థిక మంత్రి స్వారేసుగారిని, తాటస్థ్య కమిటీకి అర్జంటీనా సనేటరు మేలో గారిని నియమింపడనుయినది.

### ఇంగ్లండులో పన్ను హెచ్చింపు:

రోజుకు 80 లక్షల పౌన్లు ఖర్చు ఇంగ్లండు యుద్ధసన్నాహానికి అవుతున్నది. ఇదివరకటన్నా 1 వారానికి 170 లక్షల పౌన్లు ఎక్కువైంది. దాన్ని పూడ్చడంకోసం ఇకంటాక్సు రెట్టింపు చేశారు. విలాసవస్తువులపై ఎక్కువపన్ను వేశారు.

### తూర్పు ఆసియారంగం:

చైనా- జపాను యుద్ధం జరుగుతూ నేవున్నది.

### నౌకాయుద్ధం:

19 జపాను నౌకలు కలసి చైనామీద పడినవి. చైనా వాటిని ఎదిరించి పోరాడినది. ఒక రేవు పట్నాన్ని మాత్రం జపాను పట్టుకోగలిగింది.

### జపాను నూతనమంత్రివర్గం:

ప్రిన్సు కోనాయి ప్రధానమంత్రి మట్సువొకా విదేశాంగమంత్రి. మాటలు చవికిరావు, ఇప్పుడు చేతలు కావాలె అని మట్సువొకా ప్రకటించినాడు. ఆచేతలేమిటో చూడాలె.

### భారతదేశంలో:

భారత రాజకీయాలు అగమ్యగోచర స్థితిలో నున్నవి. కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానానికి ఇండియా గవర్నమెంటువారు ఇంకా జవాబు చెప్పలేదు. ఇండియా కార్యదర్శి అమెరీగారు ప్రకటనలేమీ చేయలేదు. చేయరు కూడ. వైస్రాయిగారు రాష్ట్రాల పర్యటన ప్రారంభిస్తున్నారు. ఆయా రాష్ట్రాలల్లో ప్రజాభిప్రాయాన్ని కూడ గమనిస్తారట. చెన్నపట్నం వచ్చినపుడు రాజాజీగారితో మాట్లాడుతాడని ఒక వదంతి.

### రాజాజీ ప్రకటనలు:

కాంగ్రెసు వర్కింగుకమిటీవారి తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ రాజాజీ ఒక ఉపన్యాసమిచ్చాడు. మరొక ప్రకటనచేశాడు. రెంటిల్లోనూ సారాంశం వక్కటే. యిదివరలో చేసిన "వర్సైల్సు" కర్మవలన యూరపుకు నేడీగతి పట్టింది. ఆ సమయంలో ఇండియా బ్రిటిషువారికి సహాయపడడానికి సిద్ధంగా వున్నది. కాని ఇండియా స్వాతంత్ర్య దేశమని ప్రకటనచేస్తేనే గాని అది సాధ్యంగాదు. ఇంతట చైనా దేవుడు బ్రిటనుకు మంచిబుద్ధి పుట్టించుగాక అని భగవంతుని రాజాజీ ప్రార్థించినాడు.

### ఇంకా ఏమి డొమినియన్ ప్రతిపత్తి?

జవహర్‌లాల్ నెహ్రూగారు నేషనల్ హెరాల్డు అనేపత్రికలో "వచనతి ఏమి" అనే శీర్షికక్రింద ఇలా వ్రాశారు.

"మనము వారి విధానానికి సంపూర్ణ వ్యతిరేకులము. ప్రపంచములో వారిపరిపాలన స్థాపించబడినఎడల అది గొప్పవిపత్తుమే. కాని బ్రిటీషువారి సామ్రాజ్యతత్వముక్రింద అణగివుండడం కష్టతరం. బ్రిటీషువారికి పరీక్షాకాలమయిన ప్రస్తుత ప్రపంచయుద్ధం జరిగేటప్పుడు బ్రిటీషువారిని కలవరపరుచకుండా ఓర్పుతో నెలలకొలది గంభీరంగా వేము కాచుకొనివుండడం వలన బ్రిటీషువారి సామ్రాజ్యతత్వం చక్కగా బహిరంగపరుచబడింది."

పిరివ్యాసంలో మరొకచోట "ఈయుద్ధంలో జర్మనీ గెలిచినా, ఓడినా యూరప్‌లో గాని ప్రపంచంలో గాని ఒకగొప్ప మార్పుజరుగుతుంది" అని వ్రాశారు

నెహ్రూగారు ఆంగ్లో అమెరికా సహాకార్య యొక్క ప్రాధాన్యాన్నికూడా తమ వ్యాసంలో సూచించారు.

---


వ్యవధిలేదు కనుక యావన్మందికీ ఇదే ఆహ్వానం!

డి. ఎల్. రామచంద్రన్
డైరెక్టుచేసిన

బొండాం పెళ్లి

జరిపించుటకుగాను

"చదువుకున్న భార్య" తో సహా

బారిష్టరు పార్వతీశమ్ గారు

విచ్చేయబోతున్నారు ★ డైరెక్షన్: ఆర్. ప్రకాశ్

దిగువ తెల్పిన స్థలాల్లో మీకు సదుపాయమైన చోటికి
దయచేసి, కార్యము జయప్రదం కావింపగోరుచున్నాము

7 ఆగస్టు 1940

| | | | |
|---|---|---|---|
| బెజవాడ | శ్రీ దుర్గాకళామందిరం | రాజమండ్రి | హనుమాన్ పిక్చర్ ప్యాలెస్ |
| గుంటూరు | సరస్వతీ టాకీస్ | కాకినాడ | క్రౌన్ టాకీసు |
| తెనాలి | సత్యనారాయణ టాకీస్ | విశాఖపట్నం | పూర్ణా థియేటర్ |
| ఏలూరు | రామకృష్ణ టాకీస్ | విజయనగరం | శ్రీ కృష్ణసినిమా |

బెంగుళూరు .... మెజిస్టిక్ సినిమా

9 ఆగస్టు 1940

సికింద్రాబాద్ .... .... రాజేశ్వరీ టాకీసు

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
సరస్వతీ టాకీస్ లిమిటెడ్
బెజవాడ.

బ్రాంచి:
గాంధీనగరు
బెంగుళూరు సిటీ.


...r, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore.